



సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 21 జనవరి 2026
పేజీలు 8



# ఉద్యోగార్థీ...
# ఈ మూడు సూత్రాలు తెలుసుకో..!

INTER EXAMS ★ ECONOMICS ★ HISTORY




ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి





# ఉద్యోగార్థి..! ఈ మూడు సూత్రాలు తెలుసుకో..!

**పోటీ పరీక్షలు రాసిన వారిలో కొందరికే సక్సెస్ వస్తుంది. అందరికీ ఎందుకు రాదు? అంటే కొంత వెటకారంగా కూడా చెప్పవచ్చు. పరీక్షలు రాసిన వారి సంఖ్య కన్నా పోస్టులు తక్కువగా ఉంటాయి కనుక పరీక్షలు రాసిన వారందరికీ జాబులు రావు. మరి వచ్చిన వారి సంగతేంటి? జాబులు సాధించిన వారి విధానం ఏమిటి? ఇక రెండోది, నిరంతరం పరీక్షలు రాస్తూ కూడా జాబులు ఎందుకు రావటం లేదు? ఎందుకు సాధించలేకపోతున్నారు? వీటికి జవాబులు కనిపెట్టాలంటే మంత్రదండం అవసరం లేదు. మన ప్రిపరేషన్‌లో కొద్దో గొప్పో మార్పులతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు.**

గతంలో మనం ఒకటి, రెండుసార్లు పోటీ పరీక్షలు రాసి ఉంటాము. కానీ జాబ్ రాలేదు అని అక్కడితో ఆగిపోతాము. కానీ ఎందుకు జాబ్ రాలేదని విశ్లేషించుకోవటం ముఖ్యం. ఎగ్జాంలో ఉన్న ఏ సెక్షన్‌లలో మార్కులు తగ్గాయి? ఏ సెక్షన్‌లలో తనకు పట్టుంది? మార్కులు తగ్గినది ఎక్కడ? పెరిగినది ఎక్కడ? అనేది మనం విశ్లేషించుకోవాలి. నిజాయితీగా మాట్లాడుకోవాలంటే మనకు మన ఎడ్యుకేషన్ బ్యాగ్రౌండ్‌ను బట్టి నిజంగానే కొన్ని సబ్జెక్టులు సులువుగాను, మరికొన్ని సబ్జెక్టులు కొంత కష్టంగాను ఉంటాయి. కష్టంగా ఉన్న సబ్జెక్టుల కొరకే కోచింగ్ అవసరం. ఫ్యాకల్టీ అవసరం. గైడెన్స్ అవసరం. ఇదొకటి, నెక్స్ట ఇంకోటేంటంటే తరచుగా మనం పోటీ పరీక్షలు రాస్తున్నపుడు మనకి పట్టున్న సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు రావటం జరుగుతుంది. ఇది బై నేచర్. పట్టులేని సబ్జక్టులలో తక్కువ మార్కులు రావటం కూడా బై నేచరే. నేనంటాను, తక్కువ పట్టున్న సబ్జక్టులో నాలుగు మార్కులు పెంచుకోవటం కన్నా పట్టున్న సబ్జక్టులలోనే పది మార్కులు పెంచుకోవటం సులువు కదా. పైగా టైం అన్నది వృధా కాదు. అయితే పట్టు తక్కువగా ఉన్న సబ్జెక్టులలో కూడా కనీస స్థాయి మార్కులు సాధించి, మిగిలిన మార్కుల కొరకు పట్టున్న సబ్జెక్టులలో బాగా ప్రయత్నిస్తే మంచిది.. ఒకసారి ఆలోచించండి.

సాధారణంగా మనలో చాలమంది పరీక్షలు రాసిన తరువాత జాబ్ వస్తే సంతోషం. ఒకవేళ మిస్సయితే మాత్రం ఇలాంటి విశ్లేషణ చేసుకోవాల్సిందే. ఇపుడు ఎంత చదివినా ఎక్కని, రాని సబ్జెక్టుని పట్టుకొని వేలాడుతూ టైమ్ వేస్ట్, టైమ్ పాస్ చేసుకుంటూ పోవటం అనేది మంచిది కాదుకదా! ఉదా.ః- మనకు సమీప పట్టణంలో ఒక ఇంటర్వ్యూ ఉంది. కానీ సమయానికి వెళ్ళక, బస్ మిస్సయింది. అపుడు మనం ఇంటర్వ్యూ టైంకి చేరుకోలేం కదా. ఎలాగొలా ఏదో వాహనం ఎక్కి టార్గెట్‌కి రీచ్ అవుతాము. అవునా? కాదా? సబ్జెక్టులపై పట్టు కూడా ఇలాంటిదే.

మరి సబ్జెక్టుపై పట్టు లేకపోతే ఏం చేయాలి? పట్టు ఎలా పెంచుకోవాలి? దీనికి నా వర్షన్ జవాబుంది. ఇపుడు మీరు గురువుని నమ్మి గైడెన్స్ తీసుకోవాలి. గురువు లేదా ఫ్యాకల్టీ వద్ద నేర్చుకోవాలి. బాగా చెప్పే మంచి గురువుని ఎంచుకోవాలి. కొంత సమయం పడుతుంది. కొంత ప్రాక్టీస్ అవసరం. అభ్యాసం కొద్దీ విద్య రాణిస్తుంది. ఇంతవరకు మనం చెప్పుకున్న దానిలో, ఒకటి.. పట్టున్న సబ్జెక్టులలో మార్కులు పెంచుకోవటం సులువు. రెండోది... పట్టులేని సబ్జక్టులపై కోచింగ్ అవసరం. మీరు కనుక ఖచ్చితంగా ఈ ఫార్ములాను పాటించండి... జాబు ఎలా రాదో చూద్దాము. మనలో చాలామంది చేసే తప్పు ఇదే. తాము తమకు పట్టున్న సబ్జక్టులలో మార్కులు పెంచుకోవటం మానేసి (ఇది సులువైనది) పట్టులేని సబ్జక్టులపై సమయం సంహారం చేయడం బాధ కలిగించే అంశం.



ఇక్కడ జరుగుతున్న గొప్ప లోపం ఏంటంటే గురువు లేదా ఫ్యాకల్టీ చెప్పేది వినటం మానేసారు. సోషల్ మీడియా పెరిగిన తరువాత ప్రతివారు ఫాకల్టీ లేదా గురువు అవతారం ఎత్తారు. పాపం ఉద్యోగార్ధులను మిస్ గైడ్ చేసేస్తున్నారు. ఇందులోపడి అసలు గురువు ఎవరో తెలుసుకోవటం ఉద్యోగార్ధులకు కష్టంగా మారింది. సీనియారిటీ గురువులను వదిలేసినపుడే ఉద్యోగార్ధులకు కష్టాలు షురూ అవుతాయి. మొన్న మొన్నటి వరకు అంటే సోషల్ మీడియా రానంతవరకు ఉద్యోగార్ధులకు కేవలం ఆఫ్‌లైన్ శిక్షణ మాత్రమే ఉండింది. చక్కగా తరగతికి హాజరయి, గురువుని గుడ్డిగా నమ్మి, వారు ఏది చెబితే అది రాసుకొని చదువుకునేవారు. జాబులు వచ్చేవి. గురువుని అంత బలంగా నమ్మేవారు. ఈ ఆర్టికల్ చదువుతున్న మీరు చెప్పండి.... ఫ్యాకల్టీని నమ్మటం మానేసారు కనుకనే ఉద్యోగార్ధులకు ఇబ్బందులు మొదలయ్యాయి. ఎవరో ఒకతను తను కోచింగ్ లేకుండానే జాబు కొట్టినట్లు మీడియాలో చెబుతారు. ఉద్యోగార్ధులు ఇది నమ్ముతారు. కానీ ఉద్యోగార్ధులకు తెలియనిది ఏమంటే, అలా చెప్పేవారు అసలు ఎక్కడా, ఏ గురువు వద్ద పాఠం వినకుండానే పోటీ పరీక్షలలో విజయం సాధించలేదు. సబ్జెక్టుకి సంబంధించి బేసిక్ కోచింగ్ ఎక్కడో ఒకచోట తీసుకునే ఉంటారు. కానీ అలా చెబుతారు. వారి ఉద్దేశ్యంలో ఉద్యోగార్ధులను ఉత్తేజితం చేయటానికి, స్ఫూర్తిని నింపడానికి అలా వారు చెప్పి ఉండవచ్చు. కాని అందరికీ ఒకే నేపథ్యం ఉండదు. అందరి ఐక్యూలు ఒకేలా ఉండవు. దీనివల్ల చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉన్నది. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే ఉద్యోగార్ధులు ఇది తెలుసుకోవాలి. తమ శక్తి సామర్థ్యాలేమిటో తామే తెలుసుకోగలగాలి. పోటీ పరీక్షల్లో గురువులు చెప్పింది తప్ప మిగిలిన వారు చెప్పేది అంత విశ్వసనీయంగా ఉండకపోవచ్చు. కనుక పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే ఉద్యోగార్ధి ఇది తెలుసుకోవాలి.

ఒకటి, పట్టున్న సబ్జెక్టులో మార్కులు పెంచుకోవాలి, రెండోది పట్టులేని సబ్జక్టులకు గాను మంచి ఫ్యాకల్టీ వద్ద కోచింగ్ తీసుకోవాలి. మూడు, పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్న ఉద్యోగార్ధుల ఐక్యూ ఒకేలా ఉండదని గ్రహించాలి. ఏదో అంటాం చూడండి!..తెలియని బాటను పట్టుకుని వెళ్ళే బదులు, తెలిసిన బాటనే వెళితే మంచిది. ఈ సూత్రం ప్రధానంగా పోటీ పరీక్షలకి వర్తిస్తుంది. ఈ 2026 నూతన సంవత్సరంలో మీరు ఈ మూడు సూత్రాలు పాటించండి. ఖచ్చితంగా జాబ్ సాధిస్తారు. మిమ్ములను మీరు మార్చుకోండి... పెద్దలు చెప్పేది వినండి... సీనియర్ల పాఠాలు వినండి.. దీనివల్ల సులువుగా ఆవలి తీరాలకు చేరుకుంటారు.

హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# విద్య, ఉద్యోగ సమాచారం



**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో ఉద్యోగాలు..**

భారత ప్రభుత్వ రంగ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 2026 సంవత్సరానికి 600 అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్లో 11, తెలంగాణలో 17 ఖాళీలు ఉన్నాయి. అప్రెంటిస్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నోటిఫికేషన్లో సూచించిన విధంగా పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి 20 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు కలిగిన వారు ఆన్లైన్ విధానంలో జనవరి 25, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతల మెరిట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.12,300 చొప్పున స్టైపెండ్ చెల్లిస్తారు. వివరాలకు ttps://bankofmaharashtra.bank.in/current-openings వెబ్‌సైట్ చూడండి.

**IBPS వార్షిక పరీక్షల క్యాలెండరు**

ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) 2026-27 సంవత్సరానికి సంబంధించి వార్షిక పరీక్షల క్యాలెండరు విడుదల చేసింది. ఈ క్యాలెండర్‌లో కింద ప్రొబేషనరీ ఆఫీసర్స్ (PO), మేనేజ్మెంట్ ట్రైనీస్, స్పెషలిస్ట్ ఆఫీసర్స్, కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ (CSA), RRB అధికారులు వంటి పోస్టులను భర్తీకానున్నాయి.

ముఖ్యమైన పరీక్షల తేదీలు..

•పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్ (CRP PO/MT-XVI, SPL-XVI, CSA-XVI)లో ప్రొబేషనరీ ఆఫీసర్స్ (PO/MT) పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షలు ఆగస్టు 22,23 తేదీలలో జరుగుతాయి. మెయిన్స్ పరీక్ష అక్టోబర్ 4, 2026వ తేదీన జరుగుతుంది.

•స్పెషలిస్ట్ ఆఫీసర్స్ (SO) పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్ష ఆగస్టు 29, 2026న జరుగుతుంది. మెయిన్స్ పరీక్ష నవంబర్ 1, 2026న జరుగుతుంది.

•కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ (CSA) పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షలు అక్టోబర్ 10,11 తేదీలలో, మెయిన్స్ పరీక్ష డిసెంబర్ 27, 2026న జరుగుతుంది.

•RRB ఆఫీసర్ స్కేల్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు నవంబర్ 21, 22 తేదీలలో జరుగుతాయి. మెయిన్స్ డిసెంబర్ 20న జరుగుతాయి.

• ఆఫీస్ అసిస్టెంట్స్ ప్రిలిమ్స్ డిసెంబర్ 6, 12, 13 తేదీలలో జరుగుతుంది. మెయిన్స్ 2027 జనవరి 30న నిర్వహిస్తారు.

**యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూ తేదీ మార్పు**

జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే వేడుకల నేపథ్యంలో నిర్వహించే 'ఫుల్ డ్రెస్ రిహార్సల్' కారణంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2025 జనవరి 22వ తేదీన జరగాల్సిన ఇంటర్వ్యూలను రీషెడ్యూల్ చేశారు. 2026 జనవరి 22 మధ్యాహ్నం షిఫ్టో జరగాల్సిన ఇంటర్వ్యూ 2026 ఫిబ్రవరి 27 ఉదయం షిఫ్టుకు మార్పు చేశారు.

**A.P. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లో ఉద్యోగాలు**

A.P. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలో ఆఫీస్ కో-ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరితేదీ 27 జనవరి 2026. ఈ నోటిఫికేషన్‌లో మొత్తం పోస్టులు 35 ఉన్నాయి. వయస్సు 18 సంవత్సరాలు నుంచి 42 సంవత్సరాలు మధ్యలో ఉండాలి. పూర్తి చేసిన దరఖాస్తు ఫారం రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే చైర్మన్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలకు ఆయా జిల్లాలలో సమర్పించాలి. ఈ రిక్రూట్మెంట్‌లో ఉద్యోగాలు తాత్కాలిక పద్ధతిలోనివి. ఆఫీస్ కోఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి రికార్డు అసిస్టెంట్‌కు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. వివరాలకు https://ecourts.gov.in/ వెబ్‌సైట్ చూడండి.

**తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 10 వేల పోస్టులు**

తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో త్వరలో మరో 10వేల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడనుంది. ప్రభుత్వం రెండేళ్లలోనే వైద్యారోగ్యశాఖలో 9,572 ఉద్యోగాలను భర్తీ చేయగా, మరో 7,267 ఉద్యోగాల నియామక ప్రక్రియ పురోగతిలో ఉంది. వీటితోపాటు త్వరలో 10 వేల పోస్టుల భర్తీకి సీఎం అనుమతి ఇచ్చారు.

**ఏపీలో 97 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 97 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఏపీ వైద్యసేవల నియామక బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 27వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

# TG Intermediate Model Question Papers

# ECONOMICS



## Intermediate, Economics - Ist Year
### Model Question Paper

**Time : 3 Hrs Max. Marks : 100**

**SECTION - A (3x10=30)**

Note :1) Answer ANY THREE of the Following questions in 40 lines each.
2) Each question carries TEN marks.

1. Describe the law of diminishing marginal utility, its limitations and importance.
2. Critically examine the law of variable proportions.
3. Explain the meaning of perfect competition. Illustrate the mechanism of price determination under perfect competition.
4. What are various methods of calculating national income? Explain them.
5. Explain the keynesian theory of employment.

**SECTION - B (8x5=40)**

Note : i) Answer any EIGHT of fhe following questions in 20 lines each.
ii) Each question carries FIVE marks.

6. What is utility? What are its types?
7. Analyze the characteristics of wants?
8. Illustrate the reasons for negative sloping demand curve.
9. What are the factors that determine the demand?
10. Explain the relationship betweeen Average cost and Marginal cost?
11. What is monopoly? What are its characteristics?
12. What are the determing factors of real wages?
13. What are the factors that determine national income?
14. What are the sources of public revenue?
15. What is barter system? what are its difficulties?
16. What is statistics? Explain its relationship with economics?
17. What is Median? What are its merits and drawbacks?

**Section - C (15x2=30)**

Note : i) Answer any FIFTEEN of the following questions in 5 lines each.
ii) Each question carries 2 marks.

18. Micro Economics
19. Wealth Concept.
20. Ordinal Utility.
21. Budget line/Price line
22. Demand Function
23. Cros Demand
24. Perfectly inelastic Demand
25. Division of Labour
26. Selling Cost
27. Contract rent.
28. Net Interest.
29. Expand CSO and its responsibility.
30. Budget
31. J.B. Say's Law of markets.
32. Currency.
33. Clearence House
34. Types of inflation
35. Pie-diagram
36. Wages : 380, 430, 480, 480,480,480, 520, 590, 600, 600---> Find mode
37. Compute Median for the following data : 5, 7, 7, 8, 9, 10, 12, 15 and 21

## Intermediate, Economics - Ist Year
### Model Question Paper

**Time : 3 Hrs Max. Marks : 100**

సెక్షన్-ఎ

**నోట్ : 1) ఏవైనా మూడు ప్రశ్నలకు 40 పంక్తుల్లో సమాధానాలు వ్రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.**

1. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని వివరించి, పరిమితులను, ప్రాధాన్యతను విశదీకరించండి.
2. చరానుపాతాల సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. సంపూర్ణ పోటీ అర్థాన్ని వివరించి, సంపూర్ణపోటీలో ధర నిర్ణయ విధానాన్ని చిత్రీకరించండి.
4. జాతీయాదాయాన్ని లెక్కించడానికి గల వివిధ పద్ధతులను వివరించండి.
5. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని వివరించండి.

సెక్షన్ - బి

**నోట్ : -1) ఏవైనా ఎనిమిది ప్రశ్నలకు 20 పంక్తుల్లో సమాధానాలు రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.**

6. ప్రయోజనం అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు?
7. కోరికల లక్షణాలను వివరించండి.
8. డిమాండ్ రేఖ రుణాత్మక వాలుకు గల కారణాలను విపులీకరించండి.
9. డిమాండ్‌ను నిర్ణయించే అంశాలు వివరించండి.
10. సగటు వ్యయం,ఉపాంత వ్యయం మధ్య గల సంబంధాన్ని వివరించండి.
11. ఏకస్వామ్యం అంటే ఏమిటి? లక్షణాలను తెల్పండి.
12. నిజ వేతనాలను నిర్ణయించే కారకాలు ఏమిటి?
13. జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు ఏవి?
14. ప్రభుత్వ రాబడి మార్గాలేవి?
15. వస్తు మార్పిడి విధానం అంటే ఏమిటి?అందులో గల ఇబ్బందులు ఏమిటి?
16. గణాంక శాస్త్రం అంటే ఏమిటి? అర్ధశాస్త్రంతో దానికి గల సంబంధాన్ని వివరించండి?
17. మధ్యగతం అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు, పరిమితిలను తెల్పండి?

సెక్షన్ - సి

**నోట్ : 1) ఏవైనా పదిహేను ప్రశ్నలకు 5 పంక్తుల్లో సమాధానాలు రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

18. సూక్ష్మ అర్ధశాస్త్రం
19. సంపద భావన
20. ఆర్డినల్ ప్రయోజనం
21. ధరరేఖ / బడ్జెట్ రేఖ
22. డిమాండ్ ఫలం
23. పూరక డిమాండ్
24. పూర్తి అవ్యాకోచ డిమాండ్
25. శ్రమ విభజన
26. అమ్మకం వ్యయాలు
27. ఒప్పంద భాటకం
28. నికరవడ్డీ
29. CSOను విస్తరించి, దాని బాధ్యతను తెల్పుము.
30. బడ్జెట్
31. J.B. 'సే'-మార్కెట్ సూత్రం
32. కరెన్సీ
33. కరెన్సీ
34. ద్రవ్యోల్బణం- రకాలు
35. పై రేఖా చిత్రం (Pie-diagram)
36. వేతనాలు : 380, 430, 480, 480,480,480, 520, 590, 600, 600 - బాహుళకం కనుక్కోండి.
37. కింద తెలిపిన విలువలకు మధ్యగతమును కనుక్కోండి.
5, 7, 7, 8, 9, 10, 12, 15 మరియు 21

## Intermediate, Economics
### II Year
### MODEL QUESTION PAPER

**TIme : 3 Hrs Max. Marks : 100**

**SECTION - A (3x10=30)**

Note : i) Answer any THREE of the following questions in 40 Lines each.
ii) Each question carries TEN marks.

1. Analyze critically the characteristics of developing economics with special reference to India.
2. How do you reduce inequalies in the distribution of income and wealth?
3. Describe the causes for low productivity in agriculture.
4. Examine the problems of small scale industries in India?
5. Describe the demographic profile of Telangana state?

**Section - B (8x5=40)**

Note : i) Answer ANY EIGHT of the following questions in 20 lines each.
ii) Each question carries FIVE marks.

6. Explain the National Health Policy (NHP), 2017.
7. Examine the different types of unemployment.
8. Examine the causes for poverty in India.
9. Write a note on NITI-Aayog.
10. What are the causes of Rural Indebtedness.
11. Explain the functions of NABARD.
12. What are the major feeatures of industial policy resolution 1991?
13. What are the major objectives of LIC
14. Asses the role of international trade on Indian Economy?
15. Why should we protect the environment.
16. Write brief note on education profile of the state.
17. Write a brief note on Abhaya Hastam.

**SECTION - C (15x2-30)**

Note : i) Answer ANY FIFTEEN of the following questions in 5 lines eac.
ii) Each question carries TWO Marks.

18. Physical Quality of Life Index
19. Infant mortality rate.
20. Literacy rate.
21. Janani Suraksha Yojana
22. Per Capita Income
23. Inclusive groeth.
24. Perspective planning and Annual planning
25. Green Revolution.
26. Microfinance
27. Buffer Stock
28. Liberalisation.
29. Make in India
30. Teritary Sector
31. Bharat Net
32. Foreign direct investment(FDI)
33. Balance of Payments.
34. Types of Environment.
35. Sustainable development.
36. Rythu Bharosa
37. Mahalakshmi

## Intermediate, Economics - II Year
### MODEL QUESTION PAPER

**TIme : 3 Hrs Max. Marks : 100**

సెక్షన్-ఎ

**నోట్ : 1) ఏవైనా మూడు ప్రశ్నలకు 40 పంక్తుల్లో సమాధానమిమ్ము.**
**2) ప్రతి ప్రశ్నకు పది మార్కులు.**

1. భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. ఆదాయ, సంపద పంపిణీ లోని అసమానతలను ఏవిధంగా తగ్గించగలరో వివరించండి.
3. వ్యవసాయరంగంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను విశదీకరించండి.
4. భారతదశంలో చిన్నితరహా పరిశ్రమల సమస్యలను పరిశీలించండి.
5. తెలంగాణ రాష్ట్ర జనాభా తీరుతెన్నులను వివరించండి

సెక్షన్ - బి **(8x5=40)**

**నోట్ : 1) ఏవైనా ఎనిమిది ప్రశ్నలకు 20 పంక్తుల్లో సమాధానమిమ్ము. 2) ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు.**

6. జాతీయ ఆరోగ్య విధానం (ఎన్‌హెచ్‌పి), 2017ని వివరించండి.
7. వివిధ నిరుద్యోగిత రకాలను పరిశీలించండి.
8. భారతదేశంలో పేదరికానికి గల కారణాలను వివరించండి.
9. నీతి - ఆయోగ్‌పై లఘు వ్యాఖ్యలను రాయండి.
10. గ్రామీణ రుణగ్రస్తతకు గల కారణాలేవి.
11. నాబార్డ్ విధులను తెల్పండి.
12. పారిశ్రామిక విధాన తీర్మానం, 1991 ముఖ్య లక్షణాలను వివరించండి.
13. జీవిత బీమా (ఎల్ఐసి) సంస్థ ప్రధాన లక్ష్యాలేవి?
14. భారతదేశ ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ వర్తక పాత్రను అంచనా వేయండి.
15. పర్యావరణాన్ని ఎందుకు సంరక్షించాలి?
16. రాష్ట్రంలో విద్య తీరుతెన్నులను క్లుప్తంగా వ్యాఖ్యానించండి.
17. అభయ హస్తం పథంకం పై లఘువ్యాఖ్య రాయండి.

సెక్షన్ - సి

**నోట్ : 1) ఏవైనా 15 ప్రశ్నలకు 5 పంక్తుల్లో సమాధానమిమ్ము.**
**2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

18. భౌతిక జీవన ప్రమాణ సూచిక
19. శిశుమరణాల రేటు
20. అక్షరాస్యతారేటు
21. జననీ సురక్షా యోజన
22. తలసరి ఆదాయం
23. సమ్మిళిత వృద్ధి
24. దీక్షదర్శి ప్రణాళిక, వార్షిక ప్రణాళిక
25. హరితవిప్లవం
26. సూక్ష్మ విత్తం
27. బఫర్ నిల్వ
28. సరళీకరణ
29. భారతదేశంలో తయారుచేయుట (మేక్ ఇన్ ఇండియా)
30. తృతీయరంగం
31. Bharat Net
32. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)
33. విదేశీ వర్తక చెల్లింపుల శేషం
34. పర్యావరణ రకాలు
35. సుస్థిరమైన అభివృద్ధి
36. రైతు భరోసా
37. మహాలక్ష్మి పథకం




ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# NET, SET, J.L.,DL — William Wordsworth "Tintern Abbey" — English Literature

William Wordsworth
"Tintern Abbey"

Short notes for NET, SET, J.L.E.D. & for quick revision

- William Wordsworth is known as the High Priest of Nature.
- In 1798, he brought out The Lyrical Ballads with Samuel Taylor Coleridge, the book that inaugurated the Romantic Age in English Literature.
- Four among the 23 poems of The Lyrical Ballads were written by Coleridge and nineteen by Wordsworth.
- In 1798, Wordsworth wrote Lucy poems while staying in Germany.
- In 1800, Wordsworth published the second edition of Lyrical Ballads with an extended preface.
- In 1805, Wordsworth completed The Prelude, which is considered his spiritual autobiography in verse in 13 books, but it was published posthumously in 1850.
- In 1843, Wordsworth became the Poet Laureate of England.
- Wordsworth's main contribution to The Lyrical Ballads was "Tintern Abbey", which was the last poem in the book.
- "Tintern Abbey" is considered a miniature of the philosophical and autobiographical epic poem he never completed, namely The Recluse.
- It celebrates his belief in pantheism, a doctrine that equates God with the forces and laws of the universe.
- The full title of the poem is "Lines Composed a Few Miles above Tintern Abbey, on Revisiting the Banks of the Wye during a Tour."
- The poem was composed in 1798, immediately after his second visit to Tintern Abbey along with his sister Dorothy Wordsworth.
- Stanza 1 beings in the present as the speaker describes the beauty around him.
- Stanza 2 departs to the past as the speaker remembers how scenes of the place sustained him the past five years.



- Stanza 3 returns to the present as the speaker contemplates his connection to nature.
- Stanza 4 tells the reader the speaker's joy at being back in such a wonderful place and his happiness at the new memories being formed.
- Stanza 5 explains to the reader the connection the speaker feels between nature and his sister.
- The poem traces the different stages in his attitude to Nature - from his boyhood days when his love for nature was sensuous, to his mature day when he became an ardent lover and worshipper of nature.
- For him, nature is his nurse, guide, guardian and the soul of his moral being.
- The river Wye is described as sylvan because it flows through woodland.
- Towards the end of the poem, Wordsworth addresses his sister as his dear friend when he realises that she is like his former self who derived sensuous pleasure from nature.
- The poem illustrates the principle of "two consciousnesses" (the poet being aware of the consciousnesses of two people), an idea Wordsworth introduced in the poem The Prelude.
- The concept of "rites of passage" has been applied in "Tintern Abbey."

### Practice Questions

**1. In which year did William Words worth write the poem "Tintern Abbey"**

a) 1789 b)1793
c)1798 d)1802

**2. Which river is mentioned in the poem?**

a) Rhine b)Thames
c)Wye d) Tyne

**3. What is the main theme of the poem "Tintern Abbey"**

a) The beauty of the Nature
b) The power of money
c) The importance of friend ship
d) The joy of youth

**4. What is the setting of the poem "Tintern Abbey"**

a) A city b) A church
c) A monastery
d) A countryside

**5. Who is the speaker in the poem "Tintern Abbey"**

a) William Wordsworth
b) Dorothy Wordsworth
c) Samuel Taylor Coleridge
d) John Keats

**6. Words worth visited the same location forthe first time in the year?**

a) 1978 b)1793
c) 1972 d) 1975

**7. Which of the following is not a phrase in the poem ?**

a) dark sycamore
b) sylvan Wye c) Hermit's cave
d) celestial light

**Answers**

**1. c 2. c 3. a 4. d**
**5. a 6.b 7.d**



**Chandra Sekhar**
**Content Writer,**
**Warangal.**




**భారత రాష్ట్రపతి- అధికారాలు, విధులు**

(గత సంచిక తరువాయి...)

**1. అబ్సల్యూట్ వీటో** (Absolute Veto)

- పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి పూర్తిగా ఆమోదం ఇవ్వకుండా తిరస్కరించే అధికారాన్నే అబ్సల్యూట్ వీటో అంటారు.

ఉదాహరణలు:

- 1954లో రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ PEPSU (Patiala and East Punjab States Union) Appropriation Bill కు ఆమోదం నిరాకరించారు.
  ఆ సమయంలో PEPSU రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. కానీ బిల్లు రాష్ట్రపతికి పంపేలోపు రాష్ట్రపతి పాలన రద్దయ్యింది.
- 1991లో రాష్ట్రపతి ఆర్. వెంకటరామన్
- MPల వేతనాలు, అలవెన్సులు మరియు పెన్షన్ (సవరణ) బిల్లు కు ఆమోదం నిరాకరించారు. ఈ బిల్లు రాష్ట్రపతి ముందస్తు అనుమతి లేకుండా, లోక్‌సభ రద్దుకు ముందు చివరి రోజున ఆమోదించబడింది.

**2. సస్పెన్సివ్ వీటో** (Suspensive Veto)

- రాష్ట్రపతి ఒక బిల్లును పార్లమెంట్ పునర్విచారణ కోసం తిరిగి పంపినప్పుడు సస్పెన్సివ్ వీటోను వినియోగించినట్టవుతుంది. అయితే, పార్లమెంట్ ఆ బిల్లును మళ్లీ ఆమోదించి రాష్ట్రపతికి పంపితే, ఆయన తప్పనిసరిగా ఆమోదం ఇవ్వాలి. అంటే, భారతదేశంలో రాష్ట్రపతి వీటోను సాధారణ మెజారిటీతోనే అధిగమించవచ్చు (అమెరికాలో



అయితే అధిక మెజారిటీ అవసరం).

NOTE : మనీ బిల్లుల విషయంలో రాష్ట్రపతికి ఈ వీటో లేదు.

మనీ బిల్లును ఆయన ఆమోదించవచ్చు లేదా నిరాకరించవచ్చు కానీ తిరిగి పంపలేడు. సాధారణంగా రాష్ట్రపతి మనీ బిల్లుకు ఆమోదం ఇస్తాడు, ఎందుకంటే అది ముందుగానే ఆయన అనుమతితో ప్రవేశపెట్టబడుతుంది.

**3. పాకెట్ వీటో** (Pocket Veto)

- ఈ వీటోలో రాష్ట్రపతి బిల్లును ఆమోదించడు, తిరస్కరించడు, తిరిగి పంపడు. కేవలం నిరవధికంగా పెండింగ్‌లో ఉంచుతాడు. ఈ విధంగా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడాన్నే పాకెట్ వీటో అంటారు.
- భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి బిల్లుపై నిర్ణయం తీసుకోవాల్సిన కాల పరిమితి లేదు. అందువల్ల ఆయన ఈ అధికారాన్ని వినియోగించగలడు. కానీ అమెరికాలో అధ్యక్షుడు 10 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి.

ఉదాహరణ:

- 1986లో రాష్ట్రపతి జైల్ సింగ్ ఇండియన్ పోస్టాఫీస్ (సవరణ) బిల్లు పై పాకెట్ వీటో వినియోగించారు.
  ఈ బిల్లు పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తుందని తీవ్ర విమర్శలు వచ్చాయి.
- 1989లో రాష్ట్రపతి ఆర్. వెంకటరామన్ బిల్లును తిరిగి పంపగా, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం దానిని ఉపసంహరించుకుంది.

**రాజ్యాంగ సవరణ బిల్లులపై వీటో లేదు**

- రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో రాష్ట్రపతికి వీటో అధికారం లేదు.
- 1971లోని 24వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం, రాష్ట్రపతి రాజ్యాంగ సవరణ బిల్లుకు తప్పనిసరిగా ఆమోదం ఇవ్వాలి.

**రాష్ట్ర శాసనంపై రాష్ట్రపతి వీటో**

(Presidential Veto over State Legislation)

- రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లు చట్టంగా మారాలంటే గవర్నర్ ఆమోదం లేదా (రాష్ట్రపతికి రిజర్వ్ చేసినపుడు) రాష్ట్రపతి ఆమోదం అవసరం.
- ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్‌కు నాలుగు ఎంపికలు ఉన్నాయి:

1. బిల్లుకు ఆమోదం ఇవ్వడం
2. ఆమోదాన్ని నిరాకరించడం
3. (మనీ బిల్ కాకపోతే) రాష్ట్ర శాసనసభకు తిరిగి పంపడం
4. బిల్లునురాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయడం



**సత్య ఇర్గదిండ్ల**
**9177323403**

# Intermediate 1st Year HISTORY

## Important Questions

ప్రశ్న1.

**చరిత్ర రచనా శాస్త్రానికి హెరొడోటస్ చేసిన సేవలు తెలపండి.**

జవాబు:

చరిత్ర పితామహుడైన హెరొడోటస్ (క్రీ.శ. 484-430) "గతంలో మానవుడు పొందిన వైఫల్యాలను గురించి కాకుండా మానవుడి వివిధ చర్యలను తెలిపేదే చరిత్ర" అని పేర్కొన్నాడు.

హెరొడోటస్ ప్రకారం చరిత్ర శాస్త్రీయమైంది, హేతుబద్ధమైంది, మానవీయమైంది. ఇతడు రచించిన 'హిస్టోరియా' అనే గ్రంథం ప్రసిద్ధ పారశీక యుద్ధాన్ని (క్రీ.పూ. 490 నుంచి 480) సవివరంగా వివరించింది. ఈ గ్రంథం తొలి క్రమబద్ధమైన రచన.

నిర్దిష్టమైన ఆధారాలను పరిశీలించి ఒక క్రమపద్ధతిలో రచించినదే చరిత్ర. వివిధ కాలాలు, పరిస్థితుల్లో మానవుల 'చర్యలను గురించి తెలుపుతున్నందువల్ల ఇది మానవీయ శాస్త్రం. కారణాలను విశ్లేషించి తర్కించి వివేచనతో రచింపబడుతుంది. కాబట్టి చరిత్ర హేతుబద్ధ శాస్త్రం అని హెరొడోటస్ తెలిపాడు.

ఈ విధంగా చరిత్ర హెరొడోటస్ ప్రకారం మానవుని చర్యలు, వాటి వెనుక ఉన్న ఆలోచనలను తెలుపుతుంది. చరిత్ర అనేది కేవలం పేర్లు, తేదీల విషయాలను తెలిపేది మాత్రమే కాదు. సొంతంగా జ్ఞానాన్ని వృద్ధి చేసుకొనేందుకు రాచబాటవంటిది.

ప్రశ్న 2.

**చరిత్ర గురించి కారల్ మార్క్స్ అభిప్రాయాలు తెలపండి.**

జవాబు:

"కోరికలు, ఆశలు నెరవేర్చుకొనే క్రమంలో మానవులు చేసే కార్యకలాపాలే చరిత్ర" అని కారల్ మార్క్స్ (1818-1883) పేర్కొన్నాడు. మానవులు, సమూహాలు తమ అవసరాలు తీర్చుకొని సంతృప్తి పొందేందుకు చేసే కార్యక్రమాలే చరిత్రలో ఉంటాయని పేర్కొన్నాడు. చరిత్ర గొప్ప సంఘర్షణ, వర్గపోరాటం అని మార్క్స్ భావన. అంటే, ఉత్పత్తి సాధనాలను స్వాధీనంలో ఉంచుకొన్న పెట్టుబడిదారీ వర్గానికి, తమ శ్రమను అమ్ముకొని జీవించే శ్రామిక వర్గానికి మధ్య సంఘర్షణగా పేర్కొన్నాడు. ఉనికిలో ఉన్న అన్ని సమాజాల చరిత్ర మొత్తం వర్గపోరాటాలతో కూడినదే ! అన్నది మార్క్స్ వాదన.

వర్గ పోరాటమే చరిత్ర ఇతివృత్తమనీ, దానినే గతితర్కం అని కారల్ మార్క్స్ అభిప్రాయం. చరిత్ర గతిలో ఆయన ఆర్థికాంశాల ప్రాధాన్యతను ఎక్కువ ప్రస్తావించెను. 'హెగెల్ల తత్వవేత్త ప్రతిపాదించిన 'యోజన', ప్రతియోజన, సంయోజన అనే సూత్రాన్ని చరిత్రకు అనువర్తింపచేసి, సామాజిక శాస్త్రాల రచన-అధ్యయనాలకు పనికొచ్చే విలువైన సూత్రాలను నిగమనం చేసినది కారల్ మార్క్స్. చరిత్రను అధ్యయనం చేసి పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుడుతుందనీ, సమాజంలో వర్గాలున్నంత కాలం, ఘర్షణ కొనసాగుతుందనీ, వర్గ పోరాటమే చరిత్ర ఇతివృత్తమనీ సామాజిక పరిణామ క్రమంలో వర్గరహిత సమాజమే చివర దశ అని మార్క్స్ అభిప్రాయపడెను.

ప్రశ్న 3.

**చరిత్ర పరిధి గురించి రాయండి.**

జవాబు:

చరిత్ర పరిధి ఏది, ఎంత ? అనే ప్రశ్నకు సమాధానంగా ఏం జరిగింది ? ఎట్లా జరిగింది ? ఎందుకు జరిగింది? అనే ఈ మూడు ప్రశ్నలే చరిత్ర పరిధిని నిర్వచిస్తాయి మరియు నిర్ణయిస్తాయి. ఒకప్పుడు రాజులు, రాణులు, మంత్రులు, యుద్ధాలు మాత్రమే చరిత్రలో ముఖ్యాంశాలుగా ఉండేవి. వారికి సంబంధించిన అంశాలే చరిత్రకు ఇతివృత్తాలు అయినాయి. నేడు "మానవుడే" అన్ని అధ్యయనాంశాలకు కేంద్రం. మానవుని కార్యకలాపాలు, ఆలోచనలు, అభిరుచులు, వ్యాపకాలు మొదలగు అంశాలు పెరిగిన కొద్ది చరిత్ర పరిధి విస్తరించును. నేడు చరిత్ర మానవ నాగరికత పరిణామంలో రెండు ముఖ్యమైన ఘట్టాలు అయిన సమాజ నిర్మాణం, రాజ్య నిర్మాణం అనే అంశాలను అధ్యయనం చేస్తుంది. ఫలితంగా చరిత్ర యొక్క పరిధి విస్తృతమైంది.

క్రీ.శ. 18వ శతాబ్దం ప్రారంభం వరకు గత సంఘటనలను వివరించేందుకే చరిత్ర పరిమితమై ఉండేది. అయితే నేడు కాలం, ప్రాంతాలను ఆధారంగా చేసుకొని మానవుని కార్యక్రమాలను అధ్యయనం చేయడం వల్ల చరిత్ర పరిధి విస్తృతమైంది. మానవ ఆవిర్భావం నుంచి నేటిదాకా దీని పరిధి విస్తరించి ఉంది. చరిత్ర గత కాలంలో ప్రారంభించి, వర్తమానాన్ని తయారుచేసి, భవిష్యత్తుకు మార్గ నిర్దేశకత్వం చేస్తుంది. యుద్ధాలు, విప్లవాలు, సామ్రాజ్య ఔన్నత్య పతనాలు, చక్రవర్తుల అదృష్ట, దురదృష్టాలు, సామాజిక వ్యవస్థ పరిణామం, సామాన్యుల జీవితాలు, చరిత్రకు ప్రధాన విషయాలు.




## చరిత్రకు ఇతర సాంఘిక శాస్త్రాలతోగల సంబంధాలు

అన్ని లక్షణాలు కలిగిన సమగ్ర శాస్త్రమే చరిత్ర. అన్ని విజ్ఞాన శాస్త్రాలు, పాఠ్యాంశాలను కలుపుకొని ఉన్న చరిత్ర పరిధికి హద్దులు నిర్దేశించలేము.

ప్రశ్న 4.

**చరిత్రకు ఇతర సాంఘిక శాస్త్రాలతోగల సంబంధాలు తెలపండి.**

జవాబు:

చరిత్రకు ఇతర సామాజిక శాస్త్రాలతో దగ్గర సంబంధం కలదు.

**1) చరిత్ర సమాజ విజ్ఞానశాస్త్రం:**

చరిత్రకు, సమాజ విజ్ఞాన శాస్త్రం (సోషియాలజీ)నకు మధ్య సంబంధం కలదు. ముఖ్యముగా కుటుంబం, తెగ, జాతి, ఆచార వ్యవహారాలు, సమాజం, మతం మొదలగు అంశాలపై ఇరు శాస్త్రాలు ఆధారపడి ఉన్నాయి.

**2) చరిత్ర - రాజనీతిశాస్త్రం:**

చరిత్ర రాజనీతి శాస్త్రాల మధ్య కూడా సంబంధం కలదు. రాజ్య నిర్మాణం, రాజ్య స్వరూపంలో పరిణామం, రాజ్యంలోని ఇతర ముఖ్యాంశాలు, వాటి పుట్టు పూర్వోత్తరాల గురించి ఇరు శాస్త్రాలు ఒకదానిపై, మరొకటి ఆధారపడి ఉన్నాయి.

**3) చరిత్ర - అర్థశాస్త్రం:**

చరిత్రకు అర్థశాస్త్రానికి కూడా అనేక విషయాలలో సంబంధం కలదు. ముఖ్యముగా ఆర్థిక వ్యవస్థ ప్రారంభం, పరిణామం, వివిధ రూపాలు, వాటి పని, తీరుతెన్నులు, సూత్రాలు, వాటివల్ల ప్రయోజనాలు మొదలైన అంశాలపై ఇరుశాస్త్రాలు ఒకదాని నుండి మరొకటి ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో ఉంటాయి.

**4) చరిత్ర ఇతర సామాజిక శాస్త్రాలు:**

చరిత్రకు మరికొన్ని ఇతర శాస్త్రాలైన ప్రభుత్వపాలనా శాస్త్రం, సాహిత్యం, పురావస్తు శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం (సైకాలజీ) మరియు మానవ శాస్త్రం (ఆంత్రోపాలజీ) మొదలగు వాటితో సంబంధం కలదు.

ముగింపు: మానవ జీవితానికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ మూలాధారాలు చరిత్ర నుండే లభించును. ప్రతి శాస్త్రానికి అధ్యయనాంశానికి చారిత్రక నేపథ్యం పొందుపరచటం ఒక శాస్త్రీయమైన పద్ధతి అయింది. వివిధ అధ్యయనాంశాలకు చరిత్ర ఆధారాలు మరియు సమాచారం ఇస్తుంది. అటులనే వాటి నుండి తిరిగి తీసుకుంటుంది. అందువలన చరిత్రకు, ఇతర సామాజిక శాస్త్రాలకు అవినాభావ సంబంధం కలదు.

ప్రశ్న 5.

**చరిత్ర రచనా శాస్త్రానికి ఇబన్ ఖల్దూన్ చేసిన సేవలు తెలపండి.**

జవాబు:

మధ్య ప్రాచ్యంలో ఇస్లాం మత ఆవిర్భావంతో చరిత్ర రచనలో మార్పులు చోటుచేసుకొన్నాయి. చరిత్రపట్ల ఆసక్తిగల అరబ్బులు మత ప్రేరణతో చరిత్ర రచనలో ధోరణులు, పోకడలను అనుసరించారు. అటువంటి చరిత్రకారుల్లో చరిత్రను సంస్కృతీ శాస్త్రంగా తీర్చిదిద్దిన ఇబన్ ఖల్దూన్ ప్రముఖుడు.

చరిత్ర అనేది గత సంఘటనలను, వాటి వెనక ఉన్న కోణాలను తార్కికంగా వివరించేది అయినా ప్రాచీన భారతీయులు చరిత్రపట్ల ఎక్కువ ఆసక్తిని కనబరచలేదు. అయినా గాథలు, పురాణాలు, సంప్రదాయాలు, ఇతిహాసాలు వంటి సాహిత్య రచనల్లో కొంతమేరకు చరిత్ర దాగి ఉంది. సన్యాసుల, ప్రబోధకుల, మత బోధకుల జీవితాలవంటి పాక్షిక చరిత్ర రచనలు ఉన్నాయి. అందుకు అశ్వఘోషుడు రచించిన 'బుద్ధ చరిత్ర', బాణుడి 'హర్ష చరిత్ర' బిల్హణుడి 'విక్రమాంక దేవ చరిత్ర' వంటివి ఉదాహరణలు. కౌటిల్యుడి అర్థశాస్త్రం, 1306వ సం?లో రచించిన 'ప్రబంధ చింతామణి'లు ప్రాచీన భారతదేశంలోని చారిత్రక రచనలు.

ప్రశ్న 6.

**చరిత్ర విజ్ఞానశాస్త్రమా ? మానవశాస్త్రమా ?**

జవాబు:

చరిత్ర అనేది విజ్ఞానశాస్త్రమా, మానవశాస్త్రమా లేదా కళ అనేది చర్చనీయాంశం. విమర్శనాత్మక ప్రక్రియ ద్వారా రూపొందిన చరిత్రకు శాస్త్ర విజ్ఞాన హోదా లభిస్తుందని రాంకీ పేర్కొన్నాడు. ఖచ్చితంగా జరిగిన విషయాలను చెప్పడమే చరిత్రకారుని ప్రథమ ధర్మం అన్నాడు. రాంకేను అనుసరించిన జె.బి. బ్యురి చరిత్రను ఖచ్చితంగా విజ్ఞాన శాస్త్రంగా పేర్కొన్నాడు.

విజ్ఞాన శాస్త్రం: విజ్ఞాన శాస్త్రం ప్రయోగాలతో కూడుకొని ఫలితాలు పునరావృతమవుతాయి. జరగబోయేది శాస్త్ర విజ్ఞానంలో ముందే ఊహించవచ్చు అదే ప్రయోగాలను శాస్త్రవేత్తలు మళ్ళీ మళ్ళీ నిరూపించగలరు. కాలచక్రాన్ని చరిత్రకారుడు వెనక్కు తిప్పలేడు. కాబట్టి గతకాలపు సంఘటనలు పునరావృతం చేయలేడు. మానవుల ఆలోచన,

నడవడికలు ఒకేరకంగా ఉండక వైరుధ్యాలతో కూడుకొని ఉంటాయి. చరిత్ర భౌతిక రసాయన శాస్త్రాల వంటి శాస్త్రం కాదు. చరిత్ర దాదాపు కాలగమనంలో పేర్చిన సమాహారమే ! చారిత్రక సంఘటనలకు నకిలీ రూపాలు ఉండవు. కానీ చరిత్ర రచనకు ఉపయోగించే శాస్త్రీయ అన్వేషణ, సత్యనిరూపణ, కృషి, విమర్శనాత్మకత చరిత్రను విజ్ఞాన శాస్త్రానికి దగ్గర చేస్తాయి.

మానవ శాస్త్రం లేదా కళ: గ్రంథస్థం చేసిన గతకాలపు మానవుల జీవనమే చరిత్ర. చరిత్రకారుడు మనోరంజకంగా దాన్ని రచిస్తాడు. అందుకు అతడు కళాకారుడు అయి ఉండాలి. ఒక క్రమపద్ధతిలో లక్ష్యాన్ని చేరుకోవడమే కళ లేదా మానవ శాస్త్రం లక్ష్యం. ఉదా: సంగీతం, నాట్యం, ఈత వంటివి కళలు. గతకాలపు వాస్తవాలను రచించే చరిత్రకారుడికి నేర్పు అవసరం. అందువల్ల చరిత్ర అనేది శాస్త్రమే కాక ప్రజలకు ఉపయోగపడే సాహిత్య రూపం అని కూడా చెప్పవచ్చు. చరిత్ర విజ్ఞాన శాస్త్రం, మానవ శాస్త్రం అని కూడా ట్రెవిలియన్ అభిప్రాయపడ్డాడు.

ప్రశ్న 7.

**చరిత్ర రచనలో సాహిత్యాధారాల ప్రాధాన్యత వివరించండి.**

జవాబు:

చారిత్రక అంశాలను రాబట్టేందుకు సాహిత్యం బలమైన ఆధారంగా ఉపయోగపడుతుంది. పాలకులు సాధించిన విజయాలు, రాజకీయ, సాంఘిక, మత విషయాలను సాహిత్య ఆధారాలు వెల్లడిస్తున్నాయి. సాహిత్య ఆధారాలు రెండు విధాలు.

1) స్వదేశీ సాహిత్యం: వేదకాలం నుండి విజయనగర కాలం వరకు ఉన్న విలువైన రచనలు రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక చరిత్రకు అద్దం పడుతున్నాయి. బౌద్ధ, జైన సాహిత్యం చరిత్ర పునర్నిర్మాణానికి ఉపయోగపడుతుంది. పురాణాలు, శాస్త్రాలు, సంప్రదాయాలను వివరిస్తున్నాయి. కల్హణుడి రాజ తరంగిణి, కౌటిల్యుడి అర్థశాస్త్రం ప్రసిద్ధ రచనలు.

2) విదేశీ సాహిత్యం: మెగస్తనీస్ ఇండికా, పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ వంటి గ్రీకు, రోమన్ రచనలు రోమ్, ఆగ్నేయాసియాతో భారత్ సంబంధాలను వెల్లడిస్తున్నాయి. టాలేమి రచన 'జాగ్రఫీ' భారతదేశంలోని వివిధ ప్రాంతాలను ప్రస్తావించింది. చైనాకు చెందిన ఫాహియాన్, హుయన్ త్సాంగ్ రచనలు భారతదేశ ప్రజల స్థితిగతులను, బౌద్ధ కేంద్రాలను వివరించాయి. ఆల్బెరునీ వంటి ముస్లిం యాత్రికులు భారతదేశాన్ని గురించి వివరించారు. మిన్హాజుద్దీన్ సిరాజ్ తన 'తబాకత్-ఇ-ఇనాసిరి' లో ఘోరి దండయాత్రలను వివరించాడు. అమీర్ ఖుస్రూ, జియాఉద్దీన్ బరౌనీ రచనలు మధ్యయుగ భారతదేశ చరిత్రను గురించి విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి. నికోలోకాంటే, డోమింగ్ పేస్, అబ్దుల్ రజాక్ వంటి ఇటలీ, పోర్చుగీసు, పర్షియన్ యాత్రికుల రచనలు విలువైన చారిత్రక అంశాలను వెల్లడించాయి.

APPSC,TGPSC
UPSC CIVIL
SERVICES EXAMS

# మహిళలపై హింస

(గత సంచిక తరువాయి...)

**గృహహింస నుండి మహిళల రక్షణచట్టం - 2005:**

మానవజాతి, సమాజం శాశ్వతంగా ముందుకు కొనసాగడంలో ప్రధానపాత్ర పోషించే స్త్రీని భారతీయ పితృస్వామ్య వ్యవస్థ సమాజంలో మహిళ స్థానాన్ని ప్రశ్నార్థకం చేసింది. మనదేశంలో స్త్రీకి సంబంధించిన సామాజిక దురాచారాలన్ని ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో మహిళలపై హింసకు కారణమైనాయి.

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వాలు మహిళల సమస్యల పరిష్కారా నికిగాను అనేక చర్యలు చేపట్టినప్పటికీ ఫలితాలు మాత్రం పూర్తిస్థాయిలో రాకపోవడమే కాకుండా గత రెండు మూడు దశాబ్దాలుగా అనేక రకాలుగా మహిళలపై హింస పెరుగుతూ వస్తున్నది. ఫలితంగా మహిళలకు సంబం ధించిన మానవహక్కులను రక్షంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2005లో గృహహింస నుండి మహిళల రక్షణ చట్టాన్ని తేవడం జరిగింది. ఈచట్టం ప్రకారం గృహంలో మహిళలను భౌతికంగా హింసించడం, వారి భావోద్వేగాన్ని అణిచివేయడం, లైంగిక పరమైన వేధింపులు, అసభ్యకరమైన ప్రవర్తన, ఆర్థిక పరమైన దోపిడి మొదలగు అంశాలను గృహహింసగా పరిగణించడం జరుగుతుంది. మహిళలు రక్తసంబంధం మరియు వైవాహికసంబంధాల నుండి గృహహింసను ఎదుర్కోకుండా రక్షణకల్పించడంతో పాటు మహిళలు గృహంలో నిర్భయంగా, ఆత్మగౌరవంతో నివసించే హక్కులను కూడా కల్పించడం ఈచట్టం యొక్క ప్రధాన ఉద్దేశం.

ఈచట్టంలో మహిళకు సంబంధించి అన్ని దశలలోని వాసహక్కుపైన ప్రధానంగా దృష్టి సాధించడం జరిగింది. గృహసంబంధాల పరంగా రెండు రకాల కుటుంబాలలో మహిళల హక్కులను గుర్తించడమే కాకుండా వాటిని రక్షంచడం కూడా జరుగుతుంది. గృహహింస నుండి మహిళలను రక్షంచడానికి గాను ఈచట్టం రక్షణ అధికారుల నియమకానికి సంబంధించి స్పష్టమైన వివరణ ఇవ్వడం జరిగింది. ఈ అధికారులు చట్టం అమలుకు సంబంధించి మేజిస్ట్రేట్‌కు సహాయపడటం జరుగుతుంది. ఈచట్టం మహిళను గృహహింస నుండి విముక్తిరాలిని చేయడానికిగాను అనేకమార్గాలు సూచించడం జరిగింది.

**గృహహింస చట్టం 2005 చాప్టర్లు - సెక్షన్లు**

గృహహింస చట్టం 2005లో 5 చాప్టర్లు మరియు 37 సెక్షన్లు ఉన్నాయి. మొదటి చాప్టర్లో గృహసంబంధాలు కల్గి ఉన్న మహిళపై అన్ని దశలలో జరిగే హింసను గృహహింసగా నిర్వచించడం జరిగింది.

రెండవ చాప్టర్లో మహిళల పట్ల శారీరకంగా, లైంగికంగా వేధింపులు అసభ్యకరమైన పదజాలం, భావోద్వేగ పరంగా అసభ్యకరమైన ప్రవర్తనవంటి అంశాలను గృహహింసగా పేర్కొనడం జరిగింది.

ఈచట్టంలోని 3వచాప్టర్లో చట్టం అమలుకు సంబంధించి రక్షణ అధికారుల నియమకాన్ని రాష్ట్రప్రభుత్వాలు చేపట్టాలని పేర్కొనడం జరిగింది. అందులోను అధికారులలో ఎక్కువమంది మహిళలు ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించడం జరిగింది. ఇదే చాప్టర్లో అధికారుల యొక్క విధులను కూడా పేర్కొనడం జరిగింది. రక్షణ అధికారులు చట్టం అమలు సందర్భంలో మేజిస్ట్రేటుకు పూర్తిగా సహకరించడం, 1987 నాటి లీగల్ సర్వీసెస్ అథరిటీ యాక్ట్ కింద భాదితులకు ఉచిత న్యాయసహాయాన్ని అందించడం, భాదితులకు వైద్య పరీక్షలు జరిపించిరి. పోర్టును, సంబంధిత మెజిస్ట్రేట్ మరియు పోలీస్ అధికారులకు అందచేయడము భాదితులకు పునరావాసం కల్పించడంతో పాటు కౌన్సిలింగ్ జరిపించడం కూడా రక్షణ అధికారుల విధి. ఈ చాప్టర్లోనే సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం 1860, కంపెనీల చట్టం 1956 ప్రకారం మహిళల హక్కులను రక్షంచేందుకు గాను బాధితులకు సహయ పడేందుకు గాను స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొనడం జరిగింది. నాలుగవ చాప్టర్లో ఈ చట్టం అమలుకు సంబంధించి ప్రభుత్వాల విధులను పేర్కొనడం జరిగింది. అందులో చట్టంలోని నిబంధనలను ప్రసార సాధనాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం, మేజిస్ట్రేట్, పోలీస్ అధికారులు, రక్షణ అధికారులు, సేవలందించే వారికి ఈచట్టం అమలుకు సంబంధించి అవగాహన సదస్సులను నిర్వహించడం, బాధితులకు సహయపడే వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూడటం, మరియు చట్టం అమలును ఎప్పటికప్పుడు సమీక్షంచడం ప్రభుత్వాల విధి అని పేర్కొనడం జరిగింది.

ఈ చట్టం లోని 5వచాప్టర్లో భాదితులకు సంబంధించిన సమాచారాన్ని ప్రత్యక్షంగా భాదితుల లేదా వారి తరపువాళ్ళు లేదా రక్షణ అధికారులు నివేదిక రూపంలో మెజిస్ట్రేటుకు పంపవచ్చని పేర్కొనడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా మెజిస్ట్రేటుకు సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం భాదితులకు విముక్తి కల్గించడం జరుగుతుంది. మెజిస్ట్రేట్‌ను ఏదశలోనైన భాదితుల లేదా నిందితులను వేరు వేరుగా లేదా ఇద్దరికి కలిపి కౌన్సిలింగ్ జరుపవచ్చు. అంతే కాకుండా భాదితురాలికి సహయపడేందుకు గాను ప్రత్యేకంగా మహిళా అధికారులను లేదా భాదితురాలికి సంబంధించిన బంధువులను రక్షణగా నియమించవచ్చు. ఈ చాప్టర్లో భాదితురాలు ఏదశలోనైన ఎలాంటి నివాసాన్నైన ఎంచుకొనే హక్కును కల్పించడం జరిగింది. అంతే కాకుండా మేజిస్ట్రేటు బాధితులపై తిరిగి హింస జరగకుండా చర్యలు తీసుకోవడం, సంఘటన జరిగిన ప్రాంతానికి మేజిస్ట్రేటు ప్రత్యక్షంగా వెళ్ళి పరిశీలించడం, భాదితురాలి ఆస్టిని కాపాడడం, కొన్ని




సందర్భాలలో ఆస్థి నష్టం జరిగితే నిందితుల నుండి నష్టపరిహారం కల్పించడం, వైద్యఖర్చులను సైతం అందజేయడం వంటి ఆజ్ఞలను కూడా ఇవ్వవచ్చు. ప్రభుత్వ అధికారులు మాత్రమే రక్షణ అధికారులుగా నియమించ బడాలని అదేవిధంగా మెజిస్ట్రేటు రక్షణ అధికారులు తమ విధిని సక్రమంగా నిర్వహించకపోయిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొనడం జరుగుతుంది. రక్షణ అధికారుల నిర్లక్ష్యంవల్ల బాధితులకు నష్టం జరిగినప్పుడు సంబంధిత అధికారులపై కేసు నమోదుచేసి సంవత్సరం జైలు శిక్ష లేదా 24 వేల వరకు జరిమాన లేదా రెండూ విధించడం జరుగుతుంది. మెజిస్ట్రేటు బాధితులకు పునరావాస ఆజ్ఞలు జారీ చేయవచ్చు. ఈ చట్టం ప్రకారం సంఘటనకు సంబంధించిన కోర్టు ఆర్డర్లను బాధితులకు, నిందితులకు ఉచితంగా అందజేయడం వంటి ఆజ్ఞలను కూడా ఇవ్వవచ్చు. మెజిస్ట్రేటు బాధితులకు పునరావాస ఆజ్ఞలు జారీ చేయవచ్చు. ఈ చట్టం ప్రకారం సంఘటనకు సంబంధించిన కోర్టు ఆర్డర్లను భాదితులకు, నిందితులకు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఈ ఆర్డర్లపై 30 రోజులలో పైకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చని కూడ పేర్కొనడం జరిగింది.

గృహహింస చట్టం - 2005కు సంబంధించి సెక్షన్ 37 ప్రకారం 2006 అక్టోబర్లో నియమాలను రూపొందించడం జరిగింది. సెక్షన్-8లోని సబ్సెక్షన్ (2) ప్రకారం రక్షణ అధికారుల నియామకం మరియు ఇతర అధికారుల పదవికి సంబంధించిన నిబంధనలు, సెక్షన్-9(1)(ఎ) ప్రకారం గృహహింస సంఘటనకు సంబంధించిన నివేదిక రూపొందించాల్సిన విధానం, 9(1) (సి) ప్రకారం మెజిస్ట్రేటుకు నివేదిక పంపే విధానాన్ని రూపొందిచడం జరిగింది. అదే విధంగా సెక్షన్-14(1) ప్రకారం సేవలందించే వారి అర్హతలు, అనుభవంకు సంబంధించిన నిబంధనలను అదేవిధంగా సెక్షన్-23(2) ప్రకారం బాధితులు అఫిడవిట్ను దాఖలు చేసే విధానం గురించి పేర్కొనడం జరిగింది.

**చట్టం అమలుతో రక్షణ అధికారుల పాత్ర**

ఈచట్టం అమలుతో రక్షణ అధికారుల యొక్క పాత్ర అత్యంత కీలకమైనదని తెలుస్తున్నది. మెజిస్ట్రేట్ ఆజ్ఞల మేరకు రక్షణ అధికారులు మహిళలను గృహహింస నుండి చట్టపరంగా రక్షంచడం జరుగుతుంది. అంతేకాకుండా ఈచట్టం అమలుకు అవసరమైన సేవలు అందిం చేందుకు గాను కౌన్సిలర్లు నియామకానికి సంబంధించి పరిశీలన జరిపి అభ్యర్థుల జాబితాను మెజిస్ట్రేటుకు పంపడం, సంఘటనకు సంబంధించిన రికార్డులను భద్రపరిచి సంబంధిత అధికారులకు పంపడం వీరి యొక్క ప్రధాన భాద్యత.

కొన్ని సందర్భాలలో రక్షణ అధికారులు రాష్ట్రప్రభుత్వం లేదా మెజిస్ట్రేటు ఆజ్ఞల మేరకు ఈచట్టం అమలుకు సంబంధించి అదనపు విధులను కూడా నిర్వర్తించాల్సి ఉంటుంది.

మహిళలపై హింస ముఖ్యంగా గృహహింసను పూర్తిగా నిర్మూలించాలంటే చట్టబద్దత తప్పనిసరి. గృహహింస నిరోధకచట్టం 2005 ద్వారా ప్రభుత్వాలు మహిళల సంక్షేమానికి, అభ్యున్నతికీ పాటు పడుతున్న తీరు శ్లాగనీయం ఐతే దీనికితోడు వివక్షత తొలగింపు, విద్య, ఉపాధికల్పన, ఆర్థిక స్వాతంత్ర్యం వంటి అంశాలపై కూడా ప్రధానంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహిళల గృహహింసకు ప్రధాన కారణం గృహయాజమాన్య హక్కు లేకపోవడమే. ఈచట్టం ద్వారా ఈ హక్కును మహిళలకు కల్పించడం హర్షించదగ్గ విషయం. ఐతే బాలికలు, వితంతువులు, అనాధ మహిళల సంరక్షణకై మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. అంతే కాకుండా ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ కోర్టులు ఎక్కువగా వివాహబంధం తెగిపోకుండా మాత్రమే చూస్తున్నందున మహిళలపై గృహహింస సమస్య పరిష్కారానికి గాను అదనంగా ప్రత్యేకకోర్టులను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరంఉంది. వీటికి తోడు ప్రభుత్వాలు ఈసమస్య పరిష్కారంలో స్వచ్ఛందసంస్థల యొక్క భాగస్వామ్యం కూడా పెంచాల్సిన అవసరం ఉంది. మొత్తానికి బాలికల, మహిళల పట్ల కుటుంబ సంబంధీకుల ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడే మహిళలకు గృహహింస నుండి పూర్తిస్థాయి రక్షణ లభిస్తుందని భావించవచ్చు.

Dr. P. Harish,
Director
Perfect
Academy,
Hyderabad.



రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.


డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**కరెంట్ అప్‌డేట్స్ జాగ్రఫి (2026 జనవరి)**

- రాజస్థాన్‌లో నాగార్ జిల్లాకు చెందిన నాగౌరి అశ్వగంధకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం జి.ఐ. (జియోగ్రాఫికల్ ఇండికేషన్) ట్యాగ్‌ను మంజూరు చేసింది.
- ప్రపంచంలో సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో భారతదేశం ఉన్నది.
- 2024-25 ప్రకారం సుగంధ ద్రవ్యాలు అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలు :
  1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
  3) ఆంధ్రప్రదేశ్ 4) రాజస్థాన్
  5) తెలంగాణ.
  13వ స్థానం కేరళ
- సుగంధ ద్రవ్యాల పరిశోధన కేంద్రం - కోజికోడ్ 1995
- సుగంధద్రవ్యాల బోర్డు - కొచ్చి, కేరళ
- భారతదేశానికి చైనాకి వివాదాస్పద ప్రాంతం - షాక్స్‌గామ్ లోయ.
- (ఈ షాక్సిగామ్ లోయ (పిఓకే) పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నది. ఈ లోయను పాకిస్థాన్ 1963 సం.లో చైనాకి ఇచ్చేసింది. 1963 చైనాకి పాకిస్థాన్‌కి బార్డర్‌లో ఒప్పందంలో అప్పజెప్పింది.
- కేరళలోని కన్నూర్ జిల్లా ఆరళంలో ఉన్న దేశంలోనే తొలి సీతాకోకచిలుకల అభరయారాణ్యంను ఏర్పాటు చేసారు.
- కేరళ ప్రభుత్వం 2025లో ఆరళం వన్య ప్రాణుల అభయారణ్యం పేరును ఆరళం సీతాకోక చిలుకల అభయారణ్యంగా మార్చింది.
- ఈ అభయారణ్యంలో 266 కంటే ఎక్కువ రకాల సీతాకోకచిలుకలకు నిలయం.
- ఇక్కడ భారతదేశపు అతిపెద్ద సీతాకోకచిలుక అయిన సదరన్ బర్డ్‌వింగ్ మరియు మలబార్ ట్రీ నింప్ వంటి అరుదైన సీతాకోక చిలుకల జాతులు ఉన్నాయి.
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జనవరి 5, 2026న గంగా సాగర్ సేతు నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు.
- సాగర్ ద్వీపాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానం చేయడానికి మురిగంగా నదిపైన ఈ వంతెనను నిర్మిస్తున్నారు.



- ఇది సుమారు 5 కి.మీ. పొడవు, 4 లైన్ల వంతెన.
- అరుణాచల్ ప్రదేశ్‌లోని కమల జల విద్యుత్ ప్రాజెక్టు (కమల్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు) అనేది కమల నదిపై నిర్మిస్తున్న 1720 మెగావాట్ల భారీ ప్రాజెక్టు. ఇది 216 మీటర్ల ఎతైన కాంక్రీటు డ్యామ్ మరియు భూగర్భ పవర్ హౌస్‌ను కలిగి ఉంటుంది. భారత దేశానికి పునరుత్పాదక శక్తిని అందించడం, బ్రహ్మపుత్ర లోయలో వరద నియంత్రణకు సహాయ పడడం దీని ముఖ్య ఉద్దేశ్యం.
- ఎన్‌హెచ్‌పిఎల్ దీనిని అభివృద్ధి చేస్తుంది.

**1. ఇటీవల జి.ఐ. ట్యాగ్‌ను పొందిన నాగౌరి అశ్వగంధ ఏ రాష్ట్రంకు చెందింది?**
1. రాజస్థాన్ 2. హర్యాణా
3. మధ్యప్రదేశ్ 4. గుజరాత్

**2. 2024-25 ప్రకారం సుగంధద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలను వరుస క్రమంలో గుర్తించండి?**
1. కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్
2. మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్
3. కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, తెలంగాణ
4. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్

**3. ఇటీవల కాలంలో వివాదాస్పదమైన షాక్సిగామ్ లోయ ఏ రెండు దేశాల మధ్య ఉన్నది?**
1. భారతదేశం-పాకిస్తాన్
2. భారతదేశం-చైనా
3. భారతదేశం-బంగ్లాదేశ్
4. భారతదేశం-శ్రీలంక

**4. షాక్సిగామ్‌లోయ పాకిస్తాన్-చైనా ఒప్పందం ఏ సంవత్సరంలో జరిగింది?**
1. 1962 2. 1965
3. 1964 4. 1963

**5. సుగంధ ద్రవ్యాల బోర్డు ఎక్కడ ఉంది?**
1. కొచ్చి 2. కోజికోడ్
3. తిరువనంతపురం 4. అలప్పి

**6. ఆరళం వన్య ప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. కర్ణాటక 2. కేరళ
3. గోవా 4. తమిళనాడు

**7. గంగాసాగర్ సేతు నిర్మాణం ఏ నదిపైన జరుగుతున్నది?**
1. రామ్ గంగా 2. ఎగువ గంగా
3. మురి గంగా 4. దిగువ గంగా

**8. జనవరి 5, 2026న గంగా సాగర్ సేతు నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. ఇది ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. అసోం 2. అరుణాచల్‌ప్రదేశ్
3. మిజోరాం 4. పశ్చిమబెంగాల్

**9. కమల జలవిద్యుత్ ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు?**
1. అరుణాచల్‌ప్రదేశ్ 2. అసోం
3. మేఘాలయ 4. మణిపూర్

**10. కమల జల విద్యుత్ ప్రాజెక్టు ఏ నదిపైన నిర్మిస్తున్నారు?**
1. లోహిత్ నది 2. కమల నది
3. టిస్తీ నది 4. మానస్ నది.

**11. కమల జల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి ఈ క్రిందివానిలో సరైన వేవి?**
1. దీనిని కమల నదిపై నిర్మిస్తున్నారు
2. బ్రహ్మపుత్ర లోయలో వరద నియంత్రణకు సహాయ పడడం దీని ముఖ్య ఉద్దేశ్యం.
3. పునరుత్పాదక శక్తిని అందిస్తుంది.
4. పైవన్నీ సరైనవే

జవాబులు :
1)1, 2)2, 3)2, 4)4,
5)1, 6)2, 7)3, 8)4,
9)1, 10)2, 11)4



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CALENDAR

(Continued from last week...)

**Without Reference Date**

- In these types of calendar reasoning questions, candidates will be provided with a date and candidates need to find the day on a given date. Let us understand it by a simple example below.

Example: What was the day on 26th January, 1950?

Solution: We know that 1600 years 0 odd days, 300 years have 1 odd day, 49 years has 12 leap years and 37 normal years. 12 times is 2 + 37 = 61 or simply 5 odd days.

- Since we know that January is the first month, the year 1950 has 26 days to calculate, so 5 odd days. Total odd days is 11 or 4 odd days. So the day is Thursday.

**Repetition**

- In these types of calendar reasoning questions, candidates will be given a year or month and based on that candidates need to find the month or year, which will have the same calendar as the given month or year.

Example: Which year will have the same calendar year as the year 2001?

Solution: To calculate the repeat year, the sum of odd days must be 7 or 0. So if we analyse like that then we get.

2001 = 1
2002 = 1




2003 = 1
2004 = 2 (leap year)
2005 = 1
2006 = 1
2007 = 1

The sum of odd days from 2002 to 2007 is 7. So the correct answer for this question will be 2007.

- How to Solve Calendar Reasoning Questions - Tips and Tricks

Candidates can find various tips and calendar reasoning tricks from below for solving the questions that may come in competitive exams.

- Tip 1: In an ordinary year, the first day of the months are same for January and October (1-10), April and July (4-7), February, March and November (2-3-11), September and December (9-12)
- Tip 2: In a leap year, the first day of the months are same for January, April, July (1-4-7), February and August (2-8), March and November (3-11), September and December (9-12)
- Tip 3: The first day of the century must be either Monday, Wednesday, Friday or Saturday. The last day of the century cannot be Tuesday, Thursday or Saturday.
- Tip 4: The same calendar repeats itself when the sum of odd days between the years and months should be zero.
- Tip 5: A leap year calendar repeats in 28 years while the calendar of an ordinary year repeats after 6 or 11 years.

So, whenever you get these types of problems, then there is no need to check all the options. You can just eliminate the options in the calendar reasoning questions by using this.

- Tip 6: Remember, in 400 years there are 0 odd days, in 300 years there are 1 odd day, in 200 years there are 3 odd days, in 100 years there are 5 odd days

**Sample**

Some sample calendar reasoning questions are given that may appear in your competitive exams:

Q1: If 25th December 1990 is a Tuesday, then what day is 25th December, 2020?

Solution: First we need to calculate the odd days from 1990 to 2020, if we do that then we get the odd number of days as

1+1+2+1+1+1+2+1+1+1+2+1+1+1+2 +1+1+1+2+1+1+1+2+1+1+1+2+1+1+1+1 = 38 or 3 odd days. ,

So the answer will be 3 odd days from Tuesday, which is Friday.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జనవరి 12 - జనవరి 18**

- వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడో తనకు లభించిన నోబెల్ శాంతి బహుమతిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అందచేశారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనను తాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్లో ప్రకటించుకున్నారు.
- సాధారణ పంచదార రుచితో, తక్కువ క్యాలరీలు గల సహజసిద్ధ చక్కెరను టఫ్ట్స్ విశ్వవిద్యాలయం పరిశోధకులు అభివృద్ధి చేశారు. దీనిని వాడిన వారికి ఇన్సులిన్ స్థాయి తగ్గింది.
- 114 రాఫెల్ యుద్ధ విమానాలను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయాలని భారత్ నిర్ణయించింది.
- గ్రీన్లాండ్ కోసం ఘర్షణ యుగాంతానికి దారి తీస్తుందని రష్యా, పోలండ్ అమెరికాను హెచ్చరించాయి.
- గ్రీన్లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడానికి సహకరించని దేశాలపై టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
- గాయంపై నేరుగా చల్లిన ఒక సెకండ్లోనే రక్తస్రావాన్ని ఆపగలిగే హెమోస్టేటిక్ ఏజెంట్ పొడిని దక్షిణ కొరియా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.
- దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యూల్‌కు సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు ఐదేండ్ల జైలు శిక్ష విధించింది.
- ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో రెండువేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.
- అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా 'ఆర్టెమిస్-2' మిషన్ ద్వారా నలుగురు వ్యోమగాములను చందమామ పైకు పంపించబోతున్నది. వచ్చే నెల 6న ఈ ప్రయోగం చేపట్టనున్నట్టు నాసా ప్రకటించింది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాధీన హెచ్చరికల నేపథ్యంలో తాము డెన్మార్క్ యూనియన్లోనే కొనసాగుతామని గ్రీన్లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడెరిక్ నీల్సన్ ప్రకటించారు.
- దేశ భద్రత, తాము నిర్మిస్తున్న గోల్డెన్ డోమ్ కోసం గ్రీన్లాండ్ చాలా అవసరమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు.
- జమ్ము కశ్మీరులోని షక్స్గామ్ లోయ ప్రాంతాన్ని చైనా తన భూభాగంగా ప్రకటించుకుంది.

## రాష్ట్రీయం

**జనవరి 12 - జనవరి 18**

- ప్రపంచంలోనే అతిపెద్దది, దేశంలోనే మొదటి గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కాకినాడ కేంద్రంగా గ్రీన్కో గ్రూప్‌కు చెందిన ఏఎం గ్రీన్ సంస్థ నిర్మిస్తోంది.
- జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తిచేసింది.
- బాలకార్మిక వ్యవస్త నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్‌ను తెలంగాణలో అన్ని జిల్లాలలో నిర్వహిస్తున్నారు.
- హైదరాబాద్‌లోని బేగంపేట విమానశ్రయంలో ఆసియా లోనే అతి పెద్ద పౌర విమానయాన ప్రదర్శన 'వింగ్స్ ఇండియా 2026'కు నిర్వహించనున్నారు.
- శ్రీకాకుళం జిల్లా పొందూరు ఖద్దరుకు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ వచ్చింది.
- కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది.
- అమెరికా మెడికల్ అసోసియేషన్(ఏఎంఏ) అధ్యక్షుడిగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం బుద్ధవరానికి చెందిన బాబి ముక్కామల ఎన్నికయ్యారు.

## జాతీయం

**జనవరి 12 - జనవరి 18**

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ62 ప్రయోగం విఫలమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నింగికెగసిన రాకెట్ కీలకమైన మూడో దశలో సాంకేతిక లోపంతో గతి తప్పింది. దీంతో అది మోసుకెళ్లిన 16 ఉపగ్రహాలు నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయాయి. అయితే స్పెయిన్కు చెందిన స్టార్టప్ సంస్థ ఆర్బిటల్ పారాడిజిమ్ 'కెస్ట్రెల్ ఇనీషియల్ డెమాన్స్ట్రేటర్ (కిడ్) శాటిలైట్ అన్ని అవాంతరాలను తట్టుకొని రాకెట్ నుంచి విడిపోయి కక్ష్యలోకి చేరింది. ఇస్రో 1993లో పీఎస్ఎల్వీ వాహక నౌకను అభివృద్ధి చేసింది. ఈ రాకెట్ ద్వారా ఇప్పటి వరకు 64 ప్రయోగాలు చేపట్టగా 60 విజయవంతమె,నాలుగు విఫలమయ్యాయి. వరుసగా రెండుపీఎస్ఎల్వీ ప్రయోగాలు విఫలమవడం ఇస్రో శాస్త్రవేత్తలను తీవ్ర నిరాశకు గురిచేసింది
- బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. పుణెలో శరద్ పవార్, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గాల కూటమిని ఓడించి విజేతగా నిలిచింది.










- 14 సంవత్సరాల 296 రోజుల వయసులో పురు షుల అండర్ 19 ప్రపంచకప్‌లో 50కు పైగా స్కోరు చేసిన అతి చిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డు అఫ్గానిస్థాన్ ఆటగాడు షాహిదుల్లా కమాల్(15 ఏళ్లు 19 రోజులు) పేరిట ఉంది.
- ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో అట్టుడుకుతున్న ఇరాన్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించడానికి కేంద్రం 'ఆపరేషన్ స్వదేశ్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం ఇరాన్లో 10 వేల మంది భారతీయులు చిక్కుకుపోయారు.
- ఫ్రెంచ్ విమాన నిర్మాణ సంస్థ డసాల్ట్ నుంచి 114 రాఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదనకు డిఫెన్స్ ప్రొక్యూర్మెంట్ బోర్డు ఆమోదం తెలిపింది.
- అభిశంసనకు వ్యతిరేకంగా జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.
- వేల సంవత్సరాల క్రితంనాటి భారతీయ 'కుట్టు నిర్మాణ' పద్ధతిలో తయారైన నౌక 'ఐఎన్ఎస్వీ కౌండిన్య' పూర్తిగా తెరచాపల సాయంతో పయనించి మస్కట్ తీరానికి చేరుకుంది.
- జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి రాకేశ్ అగర్వాల్ నియమితులయ్యారు.
- శబరిమలలో పొన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో మకర జ్యోతి దర్శనమిచ్చింది.
- ప్రధాని మోదీ సంక్రాంతి పండుగ సందర్భంగా అహ్మదాబాద్లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు.
- విమాన సర్వీసులను అనూహ్యంగా రద్దు చేసి సంక్షోభం సృష్టించినందుకు ఇండిగో ఎయిర్లైన్స్ సంస్థకు డీజీసీఏ రూ.22.20 కోట్ల జరిమానా విధించింది
- దేశంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలును పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది మాల్డా టౌన్ రైల్వే స్టేషన్ నుంచి హౌరా-గువాహటి (కామాఖ్య) మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- లోక్సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన న్యూఢిల్లీలో 28వ కామన్వెల్త్ స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారుల సమావేశాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.

---

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్-2026కు ఉమ్మడిగా ఆతిథ్యమిస్తున్న దేశాలు ఏవి?**
1) భారత్ మరియు బంగ్లాదేశ్
2) జింబాబ్వే మరియు నమీబియా
3) ఆస్ట్రేలియా మరియు జపాన్
4) దక్షిణాఫ్రికా మరియు వెస్టిండీస్
జవాబు: 2) జింబాబ్వే మరియు నమీబియా


**2. జాతీయ దర్యాప్తు సంస్థ (NIA) నూతన డైరెక్టర్ జనరల్‌గా (DG) ఎవరు నియమితులయ్యారు?**
1) శత్రుజీత్ సింగ్ కపూర్ 2) ప్రవీణ్ కుమార్
3) రాకేశ్ అగర్వాల్ 4) ఆయుశ్ మాత్రే
జవాబు: 3) రాకేశ్ అగర్వాల్.

**3. నీతి ఆయోగ్ విడుదల చేసిన ఎగుమతుల సన్నద్ధత సూచీ-2024లో ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో నిలిచింది?**
1) 1వ స్థానం 2) 3వ స్థానం
3) 5వ స్థానం 4) 8వ స్థానం
జవాబు: 3) 5వ స్థానం.

**4. ఎటువంటి ఇంజిన్ లేదా ఇనుము వాడకుండా, కేవలం తెరచాపల సాయంతో 1400 కిలోమీటర్లు ప్రయాణించి మస్కట్ చేరుకున్న భారత నౌక ఏది?**
1) ఐఎన్ఎస్వీ తరిణి 2) ఐఎన్ఎస్వీ విక్రాంత్
3) ఐఎన్ఎస్వీ కౌండిన్య 4) ఐఎన్ఎస్వీ వజ్ర
జవాబు: 3) ఐఎన్ఎస్వీ కౌండిన్య.

**5. ప్రతిష్ఠాత్మక గ్లోబల్ టీచర్ ప్రైజ్-2026 ఫైనలిస్టుగా ఎంపికైన భారతీయ ఉపాధ్యాయురాలు ఎవరు?**
1) క్రిస్టినా కోచ్ 2) రూబుల్ నాగి
3) అమృత రాయుడు 4) విహాన్ మల్హోత్రా
జవాబు: 2) రూబుల్ నాగి.

**6. నాసా (NASA) ప్రయోగించనున్న ఆర్టెమిస్- మిషన్ ఎన్ని రోజుల పాటు చంద్రుని కక్ష్యలో ప్రయాణిస్తుంది?**



1) 5 రోజులు 2) 10 రోజులు
3) 15 రోజులు 4) 30 రోజులు
జవాబు: 2) 10 రోజులు.

**7. ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి రేటు ఎంత ఉండవచ్చు?**
1) 6.3% 2) 6.7%
3) 7.2% 4) 7.5%
జవాబు: 3) 7.2%.

**8. ప్రతి సంవత్సరం భారత సైనిక దినోత్సవం ఏ రోజున నిర్వహిస్తారు?**
1) జనవరి 1 2) జనవరి 15
3) ఆగస్టు 15 4) డిసెంబర్ 4
జవాబు: 3) జనవరి 15.

**9. నీతి ఆయోగ్ ఎగుమతుల సన్నద్ధత సూచీ-2024 ప్రకారం, తెలంగాణ రాష్ట్రం ఏ ర్యాంకును కైవసం చేసుకుంది?**
1) 5వ ర్యాంకు 2) 6వ ర్యాంకు
3) 8వ ర్యాంకు 4) 10వ ర్యాంకు
జవాబు: 3) 8వ ర్యాంకు.

**10. 2025లో భారత్ మరియు చైనా దేశాల మధ్య జరిగిన మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం విలువ ఎంత?**
1) 100 బిలియన్ డాలర్లు
2) 135.87 బిలియన్ డాలర్లు
3) 155.62 బిలియన్ డాలర్లు
4) 116.12 బిలియన్ డాలర్లు
జవాబు: 3) 155.62 బిలియన్ డాలర్లు.

**11. డిసెంబర్ 2025 నెలకు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును ఎవరు గెలుచుకున్నారు?**
1) పాట్ కమ్మిన్స్ 2) మిచెల్ స్టార్క్
3) డేవిడ్ వార్నర్ 4) స్టీవ్ స్మిత్
సమాధానం: 2) మిచెల్ స్టార్క్

**12. 2025 గ్లోబల్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచిన విద్యాసంస్థ ఏది?**
1) హార్వర్డ్ విశ్వవిద్యాలయం
2) ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం
3) జెజియాంగ్ యూనివర్సిటీ
4) షాంఘై జియావో టోంగ్ యూనివర్సిటీ
సమాధానం: 3) జెజియాంగ్ యూనివర్సిటీ

**13. 2024 అధ్యయనం ప్రకారం, మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో భారతదేశం ప్రపంచంలో ఎన్నో స్థానంలో ఉంది?**
1) మొదటి స్థానం 2) రెండో స్థానం
3) మూడో స్థానం 4) ఐదో స్థానం
సమాధానం: 2) రెండో స్థానం

**14. ఇరాన్‌లో చిక్కుకున్న 10 వేల మంది భారతీయులను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ పేరు ఏమిటి?**
1) ఆపరేషన్ గంగ 2) ఆపరేషన్ కావేరి
3) ఆపరేషన్ స్వదేశ్ 4) ఆపరేషన్ శక్తి
సమాధానం: 3) ఆపరేషన్ స్వదేశ్

**15. ఇటీవల ఏ జిల్లాకు చెందిన పొందూరు ఖద్దరుకు భౌగోళిక గుర్తింపు (GI Tag) లభించింది?**
1) విశాఖపట్నం
2) శ్రీకాకుళం
3) విజయనగరం
4) తూర్పు గోదావరి
సమాధానం: 2) శ్రీకాకుళం



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**